
వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి కాకాణి


మంత్రి కాకాణికి గజమాలతో సత్కారం


ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కాకాణి


మహిళకు ఇంటి పట్టా అందజేస్తున్న మంత్రి కాకాణి

## గడప గడపకు ముగింపు సభ సక్సెస్

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సర్వేపల్లి నియోజకవర్గంలో శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా సర్వేపల్లిలో రాష్ట్ర వ్యసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ముగింపు సభ నిర్వహించారు. ఈ సభకు సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వేలాది మంది ప్రజలు తరలి వచ్చి సభను సక్సెస్ చేశారు. నియోజకవర్గంలోని 89 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో 195 రోజులపాటు 96వేల గడపలకు మంత్రి కాకాణి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

–వెంకటాచలం

## క్లుప్తంగా

### 30న సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నెల్లూరు(వేదాయపాళెం): సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో కార్మికుల ప్రదర్శన, బహిరంగ సభను ఈ నెల 30న నిర్వహించనున్నామని నగర కార్యదర్శి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాలాజీనగర్‌లోని రామచంద్రారెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక సంఘ నేతలు, కార్మికులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. నేతలు శ్రీనివాసులు, ప్రసాద్, రాంబాబు, సుధాకర్, అశోక్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

### మహాసభల జయప్రదానికి పిలుపు



నెల్లూరు(వేదాయపాళెం): బాపట్లలో ఆగస్టులో నిర్వహించనున్న వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి రమణయ్య పేర్కొన్నారు. సంతపేటలోని రామకోటయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు, సీపీఐ నేతలు సిరాజ్, మున్వర్, మున్నా, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### అత్యవసర సేవలతో ప్రాణాలు కాపాడొచ్చు



నెల్లూరు(బారకాసు): అత్యవసర సమయాల్లో స్పందించడం, ట్రామా కేర్ ద్వారా ప్రాణాలను కాపాడొచ్చని ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు. వరల్డ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డేను పురస్కరించుకొని అత్యవసర సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని వీఆర్సీ కూడలిలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఎమర్జెన్సీ విభాగాధిపతి కృష్ణచైతన్య, వైద్యులు బిందుశ్వేత, సాహిత్యారెడ్డి, కిరణ్, వైస్ ప్రెసిడెంట్ మహేశ్వరరెడ్డి, సెంటర్ హెడ్ గణేష్ నాగిరెడ్డి, రీజినల్ మార్కెటింగ్ హెడ్ ఉదయ్‌భాస్కర్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### నగదు పురస్కారాల అందజేత

నెల్లూరు (టౌన్): పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను సరస్వతీనగర్‌లోని ఐఎంఏ హాల్లో ఆదివారం అందజేశారు. మున్సిపల్ పాఠశాలల్లో చదువుతూ 550కుపైగా మార్కులు సాధించిన 48 మంది విద్యార్థులకు నగదు బహుమతులను డాక్టర్ వెంకటేశ్వరరావు, సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. జిల్లాలో అత్యధికంగా 593 మార్కులు సాధించిన గోకులకృష్ణారెడ్డికి రూ.ఏడు వేలు, 587 సాధించిన మానసకు రూ.ఆరు వేలు, 580 సాధించిన అక్షత్, పద్మరాజ్‌కు రూ.ఐదు వేల చొప్పున నగదు, జ్ఞాపికలను మేయర్ స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. 44 మంది విద్యార్థులకు రూ.నాలుగు వేల చొప్పున రైతు సంఘ నేత రాజగోపాల్, మాజీ డిప్యూటీ మేయర్ వెంకటేశ్వర్లు, వెంకటకృష్ణ, రాజేష్ ఇచ్చారు. అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.రెండు వేల చొప్పున ఉపాధ్యాయురాలు నాగవరమ్మ అందజేశారు. సుబ్బారావు, నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు విజయప్రకాష్, తిరుమలరాజు, అరవింద్, శివరామ్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా వలంటీర్ వ్యవస్థ

- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్న పాల్గొన్నారు. వలంటీర్లను సత్కరించి సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌కు వలంటీర్, సచివాలయ వ్యవస్థలు మానసపుత్రికలని అన్నారు. వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కరోనా సమయంలో వలంటీర్లు అందించిన సేవలు మరువలేనివన్నారు. వలంటీర్ల గురించి ఎక్కడకు వెళ్లి విచారించినా ప్రజలు వారిపై ఒక్కమాట పడనివ్వడం లేదన్నారు. వలంటీర్లను ప్రోత్సహించేందుకు ఇప్పటి వరకు రెండుసార్లు వలంటీర్లకు పురస్కారాలను అందజేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని వలంటీర్లకు పురస్కారాల కింద రూ.705.68 కోట్లను సీఎం ఇచ్చారన్నారు. ప్రస్తుతం మూడో విడతగా 2,33,719 మందికి పురస్కారాలను అందజేసేందుకు రూ.243.34 కోట్లను విడుదల చేశారన్నారు. ఇవన్నీ త్వరలో మీకు అందుతాయన్నారు. వలంటీర్ల శ్రమ,కష్టాన్ని ఎవరూ మరిచిపోరన్నారు కోవూరు నియోజవర్గంలో 1.07లక్షల ఇళ్లు ఉన్నాయన్నారు. గడప గడపకు మన ప్రభు త్వంలో భాగంగా ఇప్పటి వరకు 73,250 ఇళ్లను సందర్శించామన్నారు. మిగిలిన గృహాలను వచ్చే ఆగస్టులోగా సందర్శించనున్నట్లు తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన వలంటీర్లకు సేవామిత్ర కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ కే నాగేంద్రబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, గురజాల బుజ్జిబాబు, కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, ఉడతా వెంకటశేషయ్య, వైస్ఎంపీపీ అద్దంకి మమత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


విడవలూరులో పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

**దివ్యాంగుడికి ట్రైసైకిల్ వితరణ**

కొత్తూరుకు చెందిన దివ్యాంగుడు అత్తిపాటి శ్రీనివాసులుకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎలక్ట్రిక్ ట్రైసైకిల్‌ను అందజేశారు. తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ట్రస్టు ద్వారా బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్‌ను అందజేసినట్లు ఆయన తెలిపారు.

**వలంటీర్లు సంక్షేమ వారధులు**

విడవలూరు(కోవూరు): ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన వలంటీర్లు సంక్షేమ వారధుల్లా నిలవాలని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించిన ఐదుగురికి సేవారత్నాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్ల సేవలు మరువలేనివన్నారు. ఇటీవల వైదేష్ అనే వలంటీర్ మృతి చెందగా, కుటుంబాన్ని ఆదుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సీఎం సహాయ నిధి నుంచి రూ.3లక్షల చెక్కును మంజూరు చేశారని తెలిపారు వలంటీర్ తమ్ముడు అన్వేష్‌ను చౌకచర్లలో వలంటీర్‌గా నియమించినట్లు చెప్పారు.

**ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్ల వితరణ**

విడవలూరు, ఊటుకూరుకు చెందిన దివ్యాంగులు మధు, గిరమ్మకు ఎమ్మెల్యే ప్రసన్న ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లను అందజేశారు. నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి రూ.35వేల విలువ చేసే ట్రైసైకిళ్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీపీ భవానమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల లక్ష్మయ్య, కోవూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు కే నవీన్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు కే అచ్యుత్‌రెడ్డి, విజయభానురెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


ఇందుకూరుపేటలో దివ్యాంగుడికి ట్రైసైకిల్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

## సర్వేపల్లికి తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు


పొదలకూరు: బిరదవోలు నుంచి తరలివెళుతున్న నాయకులు, కార్యకర్తలు


మనుబోలు: జట్లకొండూరు నుంచి..


ముత్తుకూరు: పంటపాళెం నుంచి ..

ముత్తుకూరు: మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామానికి ఆదివారం తరలివెళ్లాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తలపెట్టిన భారీ ర్యాలీ, బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్సులు, కార్లు, బైక్‌లు, ఆటోల్లో ఉత్సాహంగా తరలివెళ్లారు.

పొదలకూరు : వెంకటాచలం మండలం సర్వేపల్లిలో ఆదివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ముగింపు సభ, ర్యాలీకి మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలి వెళ్లాయి. గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

మనుబోలు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సందర్భంగా వెంకటాచలం మండలం సర్వేపల్లిలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం తలపెట్టిన బహిరంగ సభకు మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లాయి. వివిధ గ్రామాల నుంచి వందల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు.

## గజ వాహనంపై చాముండేశ్వరిదేవి



ఇందుకూరుపేట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన గంగపట్నం చాముండేశ్వరిదేవి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారి ఉత్సవమూర్తిని గజ వాహనంపై కొలువుదీర్చి వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు అమ్మవారిని దర్శించకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉభయదాతలుగా చిల్లర సోదరులు వ్యవహరించారు.

### వీరభద్రస్వామికి శఠారి బహూకరణ



మనుబోలు: స్థానిక వీరభద్రస్వామికి చీమకుర్తి సుబ్బమ్మ జ్ఞాపకార్థంగా మనుమలు గాదంశెట్టి గంగాధర్, లక్ష్మి ఆదివారం శఠారిని బహూకరించారు. అర్చకులు శ్రీనివాసులు పంచామృతాభిషేకం, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించి శఠారిని స్వామికి అలంకరించారు.

### నేటి నుంచి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

పొదలకూరు : మరుపూరులో పునర్నిర్మించిన కామాక్షి సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ పేర్కొంది. తొలిరోజున సాయంత్రం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన, బింబశుద్ధి, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. జూన్ 1న విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

### గుర్తుతెలియని వ్యక్తి మృతి

కోవూరు: పడుగుపాడులోని క్రీడా మైదానం సమీపంలో సుమారు 60 ఏళ్లు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు ఆదివారం గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై దాసరి వెంకటేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి శరీరంపై ఎలాంటి దుస్తులు లేకపోవడంతో వస్త్రాలు కప్పి మృతదేహాన్ని కోవూరు వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### మహాజన సభ నేడు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సభ్యుల మహాజన సభను పప్పులవీధిలోని సుమంగళి కల్యాణ మండపంలో సోమవారం ఉదయం నిర్వహించనున్నామని నెల్లూరు బ్రాంచ్ మేనేజర్ టీఆర్కేవీ శర్మ ఆదివారం తెలిపారు. ఖాతాదారులు, సభ్యులు తప్పక హాజరుకావాలని, బ్యాంక్ గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు.

## పట్టపుపాళేలతో ఎంతో అనుబంధం

ముత్తుకూరు: సముద్ర తీరప్రాంతంలోని పట్టపుపాళేలతో తమకు ఎంతో కాలంగా అనుబంధం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కృష్ణపట్నం పంచాయతీ పరిధిలోని రామ్‌నగర్‌పాళెంలో ఆదివారం జరిగిన శ్రీరామనవమి–పోలేరమ్మ జాతరలో మంత్రి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికల్లో మత్స్యకార కుటుంబాలు తమకు అండదండలు అందించాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంట మత్స్యకారులు నడిచారని గుర్తుచేశారు. అందుకే మత్స్యకారుల సంక్షేమానికి సీఎం అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. శ్రీరామచంద్రుడు, పోలేరమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ మత్స్యకారులపై ఉండాలని ఆకాంక్షించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ వజ్రమ్మ, ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.


రామ్‌నగర్ ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి కాకాణి

## గోశాలలో ప్రత్యేక పూజలు



బుచ్చిరెడ్డిపాళెం: జొన్నవాడలో కొలువైన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయానికి అనుసంధానంగా ఉన్న గోశాలలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవులకు ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని గోశాలలోని గోవులకు అవసరమైన వసతులను కల్పించామన్నారు. గోవుల సౌకర్యార్థం రాళ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ వెంకటేశ్వర్లు, అర్చకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ శిక్షణా కేంద్రానికి రూ.25 వేలు విరాళం

కొడవలూరు: మండలంలోని రామన్నపాళెంలోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల భవనంలో తురకా కాంతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ శిక్షణా కేంద్రానికి సంఘ సేవకులు కాంద్ర సతీష్‌నాయుడు రూ.25 వేలు విరాళాన్ని ఇచ్చారు. యువ నేస్తం సభ్యుడు బాపట్ల వెంకటపతి చేతుల మీదుగా కేంద్రం నిర్వాహకుడు తురకా వెంకటరమణకు ఆదివారం నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్‌నాయుడు సేవా కార్యక్రమాల్లో ముందుంటారన్నారు ఉద్యోగ శిక్షణా కేంద్రానికి విరాళాన్ని అందించడం ఆయన సేవాభావానికి నిదర్శనమన్నారు. భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు, లోక్‌అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి, జయంపు కనకయ్య, హెడ్‌కానిస్టేబుల్ రమణయ్య, ట్రస్ట్ సభ్యులు పీట్ల ప్రత్యుష్ పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న వెంకటపతి

## వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొడవలూరు: గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రిసోర్స్‌పర్సన్ వీ రమేష్ సూచించారు. మండలంలోని యాల్లాయపాళెం గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులతో కథలు చెప్పించడం, చదివించడం చేసి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రిసోర్స్‌పర్సన్ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరానికి వస్తున్న చిన్నారులను ప్రోత్సహించేందుకు గ్రామానికి చెందిన దాత పీ రంగారెడ్డి సొంత నిధులతో బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఎండల్లో తిరగకుండా వేసవి శిబిరానికి పంపేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జే సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.


దాత అందజేసిన బహుమతులతో చిన్నారులు

## రాష్ట్ర ప్రజలకు జ్వాలాముఖి ఆశీస్సులు ఉండాలి

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలకు జ్వాలాముఖి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వరిగొండ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో వార్షిక ఉత్సవాలు ఆదివారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి కాకాణి హాజరయ్యారు. తొలుత దేవాదాయశాఖ అధికారులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు, అనంతరం జ్వాలాముఖి అమ్మవారికి మంత్రి కాకాణి పట్టువస్త్రాలు సమర్పించి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న జ్వాలాముఖి అమ్మవారికి ఏటా ఉత్సవాలను నిర్వహించడం శుభసూచకమన్నారు. ఎంతో చరిత్ర కలిగిన జ్వాలాముఖి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్, రాష్ట్ర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, జ్వాలాముఖి ఆలయ చైర్మన్ కోసూరు రవీంద్రయ్య, జెడ్పీటీసీ ఎంబేటి శేషమ్మ, నాయకులు కామిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, టంగుటూరు పద్మనాభరెడ్డి, సోమన శ్రీనివాసులురెడ్డి, కోటా శేఖర్‌రెడ్డి, నెల్లిపూడి సునీల్‌రెడ్డి, గండవరపు శ్యామలమ్మ, చింతంరెడ్డి దశరథరామిరెడ్డి, కోటా శేఖర్‌రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్‌రెడ్డి, జలదంకి హరి, ఆలయ ఈఓ తాతా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


జ్వాలాముఖి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పిస్తున్న మంత్రి కాకాణి

## గేదెల అపహరణపై ఫిర్యాదు

వెంకటాచలం: తన గేదెలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకెళ్లారని కసుపూరు గ్రామానికి చెందిన వల్లూరు రమేష్‌నాయుడు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నెల 24న తన 20 గేదెలను కాపలాదారుడైన మానికల పెంచలయ్య కసుపూరు చెరువు వద్దకు మేతకు తోలుకెళ్లాడని చెప్పారు. మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చి వెళ్లేలోగా ఏడు గేదెలు కనిపించలేదన్నారు. చుట్టుపక్కల ఎంత వెతికినా ఫలితం లేదన్నారు. గేదెల విలువ సుమారు రూ.3.50లక్షలు ఉంటుందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.